క్లుప్తంగా

పుష్పాలంకరణలో పైడితల్లి



ప్రత్యేక పూలంకరణలో అమ్మవారు

విజయనగరం టౌన్: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పైడితల్లి అమ్మవారు మంగళవారం పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు ఏడిద రమణ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు చేశారు. ఆలయ సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు, తాళ్లపూడి ధనుంజయ్, మూలా పాపారావు, నేతేటి ప్రశాంత్‌లు శాస్త్రోక్తంగా అమ్మవారికి పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈఓ డీవీవీ ప్రసాదరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

తెలగాలను బీసీ జాబితాలో చేర్చాలి



స్టిక్కర్లు ఆవిష్కరిస్తున్న పీవీఆర్, తదితరులు

విజయనగరం టౌన్: తెలగ కులస్తులను బీసీ జాబితాలో చేర్చాలని తెలగా సంఘ ఉత్తరాంధ్ర నాయకుడు పల్లంట్ల వెంకట రామారావు (పీవీఆర్) కోరారు. మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తమను బీసీల్లో చేర్చేంతవరకు పోరాటం చేస్తామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కరపత్రాలు, పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం పీవీఆర్ మాట్లాడుతూ, ఉత్తరాంధ్రలో అనేక మంది తెలగ కులస్తులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారన్నారు. రిజర్వేషన్లు లేక యువత ఉద్యోగాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల్లో చేర్చేందుకు చేయాల్సిన కార్యాచరణను త్వరలోనే తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో తెలగ సంఘ నాయకులు అల్లాడ శ్రీనివాసరావు, లంకలపల్లి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా హోమ్ ఓటింగ్

పూసపాటిరేగ: మండలంలోని పలు గ్రామాలలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి హోమ్ ఓటింగ్ మంగళవారం ప్రశాంతంగా జరిగింది. మండల పరిధిలో ఏడుగురు ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెల్లివలసలో ముగ్గురు, చల్లవానితోటలో ఇద్దరు, తాళ్లపేటలో ఒకరు, పసపాంలో ఒకరు ఓటు వేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం. నూకరాజు పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి.

ఆకట్టుకున్న కోలాటం



పైడిమాంబ సేవా సమితి సభ్యుల కోలాటం ప్రదర్శన

విజయనగరం టౌన్: నగరంలోని మూడులాంతర్లు వద్దనున్న పైడితల్లి చదురుగుడి ఆవరణలో మంగళవారం రాత్రి నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఆధ్యాత్మికవేత్త ఆదిభట్ల రవి గోవిందనామాలపై భక్తులకు వివరించారు. అనంతరం పైడిమాంబ సేవా సమితి గ్రూప్ నిర్వహించిన కోలాటం ప్రదర్శన అలరించింది. ఆలయ ఈఓ డీవీవీ.ప్రసాదరావు కళాకారులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పైడిమాంబ కళానికేతన్ వ్యవస్థాపకుడు ఆర్.సూర్యపాత్రో, ఆలయ సూపర్‌వైజర్ ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు బైక్ ర్యాలీ

విజయనగరం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థులకు మద్దతుగా జిల్లా కేంద్రంలో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఇంటి నుంచి ప్రారంభమయ్యే ర్యాలీ ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్, కోట జంక్షన్, గుమ్చీ, దాసన్నపేట, విద్యుత్ భవన్, కాపువీధి, నవాబు పేట, ద్వారకానగర్, ఖాదర్ నగర్, ప్రేమ సమాజం, గోకుల్ పార్క్, మండపం వీధి, తెలకల వీధి, పార్క్ గేట్, శివాలయం వీధి, సోనియా జంక్షన్, గంటస్తంభం, కన్యకాపరమేశ్వరి ఆలయం, సీఎంఆర్ జంక్షన్, రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, అంబేడ్కర్ జంక్షన్ మీదుగా తిరిగి కోలగట్ల వీరభద్ర స్వామి ఇంటి వద్దకు చేరుతుంది. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి కోరారు. సాయంత్రం 4 గంటలకు బైక్ ర్యాలీలో పాల్గొనే మహిళలందరూ కోలగట్ల వీరభద్రస్వామి ఇంటి వద్దకు చేరుకోవాలన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రచారానికి జన నీరాజనం..

- నాయకులకు పూలమాలలు వేస్తూ, హారతులిస్తూ స్వాగతం పలుకుతున్న ప్రజలు
- పారదర్శక పాలన అందించడమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం : కోలగట్ల వీరభద్రస్వామి



నాగవంశం వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు

విజయనగరం: నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు, కుటుంబ సభ్యులు, నాయకులు చేస్తున్న ఎన్నికల ప్రచారానికి స్పందన లభిస్తోంది. ఇళ్లకు వస్తున్న నాయకులకు ప్రజలు పూలమాలలు వేస్తూ, హారతులిస్తూ స్వాగతం పలుకుతున్నారు. నగరంలోని 21వ డివిజన్‌లో విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి తన అనుచరులతో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పారదర్శక పాలన అందించారన్నారు. ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ కనకల నాగవల్లి మాట్లాడుతూ.. అభివృద్ధి , సంక్షేమం అందించిన కోలగట్ల వీరభద్రస్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. టీడీపీ హయాంలో నగరం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో తప్ప ఎప్పుడూ కనిపించని వారు ఇప్పుడు ఇంటింటికీ తిరుగుతుండడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ అవనాపు లక్ష్మణరావు మాట్లాడుతూ.. నగరంపై ఉన్న మక్కువతో, అభిమానంతో అడుగడుగునా అభివృద్ధి చేస్తున్న ఘనత కోలగట్ల వీరభద్రస్వామికే దక్కిందన్నారు. ఇటువంటి నేతలను మళ్లీ గెలిపించుకుంటే నగరం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికలలో పార్లమెంట్ సభ్యుడిగా బెల్లాన చంద్రశేఖర్‌ను, శాసనసభ్యుడిగా కోలగట్ల వీరభద్రస్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ వి.విజయలక్ష్మి, 20వ డివిజన్ కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ రౌతు భాస్కరరెడ్డి, బేరు సత్యనారాయణ, కాళ్ల సత్యనారాయణ, కనకల గిరి, మొకర సతీష్ ,కనకల రమేష్, కనకల అప్పన్న పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సమగ్ర అభివృద్ధి



ప్రచారరథం నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

పూసపాటిరేగ : వైఎస్సార్‌సీపీతోనే సమగ్ర సంక్షేమం, అభివృద్ధి జరుగుతోందని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కుమిలి, బొర్రవానిపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దగాకోరు చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. హామీలు ఇవ్వడం.. అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేయడం అలవాటైన చంద్రబాబుకు ఓటు అడిగే అర్హత లేదన్నారు. జనబలం ఉన్న జగనన్నను ఎదుర్కొనేందుకు రాష్ట్రంలో అన్నిపార్టీలు కూటమిగా జత కట్టాయని, అయినా ప్రజలు విశ్వసించడం లేదన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి కందుల రఘుబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జోనల్ ఐటీ విభాగం ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు బడ్డుకొండ ప్రదీప్‌నాయుడు, మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్దనరావు, అల్లాడ రమేష్, ఎస్. సత్యనారాయణరాజు, గుజ్జు సురేష్‌రెడ్డి, పడాల శ్రీధర్, గాబు సూరప్పన్నరెడ్డి, కోట్ల రఘు, బొల్లు రమేష్, ఎడ్ల రామకృష్ణ, లంకలపల్లి రాజారావు, పి. అప్పడుదొర, తదితరులు పాల్గొన్నారు.

జన సంక్షేమం కోసం జగన్‌ను గెలిపించాలి



పినతాడివాడ ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

- నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

డెంకాడ: జన సంక్షేమ కోసం మరలా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని మోపాడ, పినతాడివాడ గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో ఆయన మాట్లాడుతూ.. పార్టీలు, కులాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగనన్న పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని కొనియాడారు. పింఛన్‌దారులకు ఇంటి వద్దే నగదు అందజేత, డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ చేసి ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో మెరుగైన పాలన అందించారని చెప్పారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, పార్టీ ఐటీ విభాగం ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, సర్పంచ్‌లు లెంక లక్ష్మణరావు, కళిశెట్టి రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు బడుకొండ రమేష్, వాళ్లె వెంకటరావు, మీసాల లక్ష్మణరావు, పతివాడ కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



సభలో పాల్గొన్న ప్రజలు

వైఎస్సార్‌సీపీని ఆదరించాలి

- ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స

నెల్లిమర్ల: ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్‌సీపీని ఆదరించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు కోరారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి 6,7 వార్డుల్లో స్థానిక కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చంద్రబాబు హయాంలో పేదలకు ఒక్క మంచి పని కూడా చేయలేదని చెప్పారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నగర పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, ఏఎంసీ చైర్‌పర్సన్ చిక్కాల అరుణకుమారి, వైస్ చైర్మన్ కారుకొండ కృష్ణ, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, కౌన్సిలర్లు చిక్కాల సంతోష్‌కుమార్, మొయిద శ్రీనివాసరావు, చిక్కాల సుమతి, జిల్లా కార్యదర్శి గంటా సతీష్, పట్టణ నాయకులు బయిరెడ్డి లీలావతి, బయిరెడ్డి నాగేశ్వరరావు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, జిల్లా కార్యదర్శి గంటా సతీష్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు కారుకొండ హరీష్, వార్డు కన్వీనర్లు పైల మురళి, తదితరులు పాల్గొన్నారు.

కూటమి బూటకపు హామీలు నమ్మవద్దు..



హాజరైన మహిళలు



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ప్రతిపక్ష పార్టీలు కూటమిగా ఏర్పడి ప్రజల ముందుకు వచ్చి బూటకపు హామీలు ఇస్తున్నాయని, వాటిని నమ్మి మోసపోవద్దని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కోరారు. నగరంలోని 18వ డివిజన్ హుకుంపేటలో, 22వ డివిజన్ ధక్కినవీధిలో, 23వ డివిజన్ బొండాడవీధిలో, పడాలపేటలో, నారాయణపురంలలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఐదేళ్లలో రాష్ట్రంలో జరిగిన సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓటెయ్యాలని కోరారు. తన హయాంలో నగరం ఎంతో అభివృద్ధి చెందిందని, మరోసారి తనకు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తనను ఎమ్మెల్యేగా, బెల్లాన చంద్రశేఖర్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమాలలో మేయర్ వి. విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు మీసాల రమాదేవి, బవిరెడ్డి సతీష్, కేదారిశెట్టి సీతారామమూర్తి, కోఆప్షన్ సభ్యురాలు పిల్లా పద్మావతి, సర్పంచ్‌లు సువ్వాడ శ్రీను, యడ్ల ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరికి ఘన నివాళులు



అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సమితి సభ్యులు

విజయనగరం: మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు శత వర్ధంతి కార్యక్రమాన్ని అల్లూరి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమితి అధ్యక్షుడు కేఏ ప్రసాద్‌రాజు, కార్యదర్శి సాగి శివాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా దాసన్నపేట అల్లూరి సీతారామరాజు జంక్షన్ లో గల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు శివ మాట్లాడుతూ.. 22 సంవత్సరాల వయస్సులోనే బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసిన వీరుడు అల్లూరిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అల్లూరి సీతా రామరాజుకు మూలికా వైద్యం, గుర్రపుస్వారీ, జ్యోతిషం, తదితర అంశాలలో ఎంతో నైపుణ్యం ఉందని చెప్పారు. కార్యక్రమంలో అల్లూరి సేవా సమితి సభ్యులు చంటి రాజు, ఎస్ఎస్ఎం రాజు, వర్మరాజు, గదుల సత్యలత, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందుల్లేకుండా చర్యలు

డెంకాడ: మండలంలో తాగునీటి సమస్యల్లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే గ్రామాల్లో క్రాస్‌ప్రోగ్రాం ద్వారా పాడైన తాగునీటి వనరులకు మరమ్మతులు చేయించామన్నారు. ఇంకా ఏ గ్రామంలోనైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లవరాజు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన కులాలకు ప్రాధాన్యం

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



కార్యక్రమంలో మాట్లాడుతున్న నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



సమావేశానికి హాజరైన యాత కులస్తులు

డెంకాడ: వెనుకబడిన కులాలకు అన్నిరంగాల్లో ప్రాధాన్యం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. ఉత్తరాంధ్ర యాత సంక్షేమ, సాంస్కృతిక సేవా సంఘం ఆధ్వర్యంలో మండలంలోని మోపాడ సమీపంలోని ఓ లేవుట్‌లో డెంకాడ, భోగాపురం, పూసపాటిరేగ, నెల్లిమర్ల మండలాలకు చెందిన యాత కులస్తులతో ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వెనుకబడిన కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆ కులాలకు తగిన గౌరవాన్ని, గుర్తింపును తీసుకువచ్చారన్నారు. యాత కులస్తుల సంక్షేమం కోసం యాత వెల్ఫేర్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్‌పర్సన్‌గా పిల్లి సుజాతను, పలువురు డైరెక్టర్లను నియమించిన విషయం తెలిసిందేనన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని చెప్పారు. ఉత్తరాంధ్ర యాత సంక్షేమ, సాంస్కృతిక సేవా సంఘ అధ్యక్షుడు పిల్లి నూకరాజు మాట్లాడుతూ .. యాత కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లగా.. కొన్నింటిని పరిష్కరించారని తెలిపారు. మనకు మేలు జరగాలంటే జగన్ మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావాలని ఆకాంక్షించారు. రానున్న ఎన్నికల్లో కులస్తులందరూ వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్సార్‌సీపీ ఐటీ విభాగం ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి బసరమణి ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడు సంపంగి మంగరాజు, జిల్లా అధ్యక్షుడు గండిబోయిన ఆది, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించండి

- 19వ డివిజన్‌లో కోలగట్లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం



19వ డివిజన్‌లో డిప్యూటీ స్పీకర్ కోలగట్లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సంధ్య, నాగాభిషేక్, తదితరులు

విజయనగరం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని డాక్టర్ సంధ్య పిలుపునిచ్చారు. నగరంలోని 19వ డివిజన్ లంకాపట్నంలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కోలగట్ల కుమార్తె, కుమారుడు డాక్టర్ సంధ్య, డాక్టర్ నాగాభిషేక్ పాల్గొని, వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు ఆవశ్యకతను వివరించారు ఈ సందర్భంగా డాక్టర్ సంధ్య మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా కోలగట్ల వీరభద్రస్వామికి మద్దతుగా ప్రజలు నిలుస్తున్నారని చెప్పారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలు తీరుస్తున్న ప్రజా నాయకుడు కోలగట్ల అని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పొట్నూరు శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు పద్మ, వెంకటరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచార పర్వం

25వ డివిజన్ జొన్నగుడ్డి ప్రాంతంలో కోలగట్ల వీరభద్రస్వామికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ దుప్పాడ సునీతతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కోలగట్ల వీరభద్రస్వామి పని చేశారని చెప్పారు. క్షేత్ర పర్యటనలు చేస్తూ, సమస్యలను గుర్తించి పరిష్కరించారని తెలిపారు. అంతకుముందు శ్రావణికి స్థానిక మహిళలు హారతులు ఇచ్చి, విజయ తిలకం దిద్ది ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యర్రంశెట్టి సునీత, వైఎస్సార్‌సీపీ నాయకులు దుప్పాడ పైడి, సతీష్, మామిడి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే వ్యక్తిని ఆదరించండి..

- నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి



25వ డివిజన్ దుప్పాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విజయనగరం: ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేసే వ్యక్తులను గెలిపించాలని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. నగరంలోని

జగన్‌తోనే సంక్షేమ పాలన..



భోగాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భోగాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని వైఎస్సార్‌సీపీ నాయకులు పడాల భానుప్రకాష్, సుందర హరీష్, పడాల శ్రీనివాసరావు, కొమ్మూరు సుభోషణరావు, కిలారి వెంకటరమణ అన్నారు. మండలంలోని అప్పన్నపేట, కొయ్యపేట, కారిగొల్లపేట, కొల్లుపేట, భోగాపురం, రాజాపులోవ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదల కోసం సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేసిన నాయకుడు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు. చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు హామీలిచ్చి తర్వాత చేతులెత్తేస్తాడన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందారంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే కారణమని చెప్పారు. మరో ఐదేళ్లు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి బడ్డుకొండ అప్పలనాయుడును ఎమ్మెల్యేగా, బెల్లాన చంద్రశేఖర్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆళ్ల ఉదయబాబు, బొల్లు గాంధీ, పోతిరెండి గోపి, బొడ్డ భాస్కరరావు, సిరిగుడి శ్రీనివాసరావు, ఇమ్మడిశెట్టి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి అఖండ మెజార్టీ కట్టబెట్టాలి



చెల్లూరులో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

విజయనగరం రూరల్: ప్రజా సంక్షేమానికి కృషి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు కోరాయి. మండలంలోని 13 గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న 22 గ్రామ పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు జగనన్న కోసం సిద్ధం కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



అలుగోలులో ఈవీఎం ఓటింగ్ విధానంపై అవగాహన కల్పిస్తున్న వైస్ ఎంపీపీ వైకుంఠం నాయుడు

నెల్లిమర్ల రూరల్: పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో మండల వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. అన్ని గ్రామాల్లోనూ వైఎస్సార్‌సీ నాయకులు, కార్యకర్తలు డమ్మీ ఈవీఎంలతో ఇంటింటా పర్యటించి ఓటువేసే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించారు. గడిచిన 58 నెలల కాలంలో ముఖ్యమంత్రి చేసిన మంచిని ఓటర్లకు వివరించారు.

టీడీపీవి బూటకపు చేరికలు

- వైఎస్సార్‌సీపీ నాయకులు బొంగ భానుమూర్తి



కార్యక్రమంలో మాట్లాడుతున్న 12వ డివిజన్ నాయకుడు బొంగ భానుమూర్తి

విజయనగరం: విజయనగరం నియోజకవర్గంలో ప్రతిపక్ష టీడీపీలోకి జరుగుతున్నవి బూటకపు చేరికలని, ఓటర్లను మభ్యపెట్టి తీసుకువెళ్లి కండువాలు వేయించడం సిగ్గుచేటని 12వ డివిజన్ వైఎస్సార్‌సీపీ నాయకుడు బొంగ భానుమూర్తి మండిపడ్డారు. తమకు తెలియకుండా చేసిన చేరికలను వ్యతిరేకించిన వారంతా మంగళవారం సాయంత్రం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నివాసంలో మళ్లీ వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా భానుమూర్తి మాట్లాడుతూ, టీడీపీ నాయకులు అనైతిక రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. బలవంతపు చేరికలు మానుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నమ్మి గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు

నెల్లిమర్ల రూరల్: పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం సీతారామస్వామి దేవస్థానంలో ఆంజనేయ స్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల ఫల రసాలతో విశేష అర్చనలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు సాయిరామాచార్యులు, నరసింహాచార్యులు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.